www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 17 జూన్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఫిర్యాదులను ఆషామాషీగా తీసుకోరాదు..



ప్రజాశక్తి-నెల్లూరు : జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల్లో విద్యుత్ శాఖపై వినియోగదారుల నుంచి అందుకుంటున్న ఫిర్యాదులను అధికారులు, సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోఆషామాషీగా తీసుకోరాదని, తొలి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని సెక్షన్ ఆఫీసర్లకు ఎస్ఇ బి.వెంకటసుబ్బయ్య ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం విద్యుత్ భవన్ నుంచి జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ బి. వెంకటసుబ్బయ్య జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న కు చెబుదాంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆషామాషీగా తీసుకోవద్దని వినియోగదారుని దగ్గరికి వెళ్లి వారి సమస్యను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. వినియోగదారుని సంతృప్తికర సేవలు అందిస్తేనే మన విద్యుత్ సంస్థకు మంచిపేరు వస్తుందన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎనర్జీ ఆడిట్ బెనర్జీ , ఇంజినీర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

మొండికేసిన 'మేఘం'..!

- రుతుపవనాలు ఆలస్యం
- మండుతోన్న ఎండలు
- అడుగంటిన భూగర్భ జలాలు

వాతావరణంలో అనూహ్య మార్పులు సంభవిస్తున్నాయి. మార్చి, ఏప్రిల్, మేలలో తీవ్రమైన ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడే జనం, జూన్‌లో వచ్చే రుతు పవనాలతో భారీ వర్షాలతో కాస్త ఉపశమనం కలిగించు కుంటారు. మేఘాలు ప్రస్తుతం మొండికేశాయి. రాయలసీమ ప్రాంతాల్లోనే నిలిచి పోయినట్లు వాతావరణశాఖ తెలిసింది. ఉషోగ్రతలు భారీగా పెరుగు తున్నాయి. శుక్రవారం 31.9 నుంచి 42.5 ఉష్ణోగ్రతలు నెల కొన్నాయి. వడగాల్పులతో, ఉక్కపోతతో జనం అల్లాడి పోతున్నాయి. వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పో తున్నాయి, అనేక చోట్ల తాగునీటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రస్తుతం వాతావరణలో అనేక అసాధరణ మార్పులు కనిపిస్తున్నాయి. అకాల వర్షాలు, తుపాన్లతోపాటు, అత్యధికంగా ఉష్ణోగ్రతలు నెలకొంటున్నాయి. జనం మారుతోన్న వాతావరణ పరిస్థితులను తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తీవ్రమైన ఎండలు నమోదయ్యాయి. వాతావరణలో తేమ శాతం భారీగా తగ్గిపోవడంతో వడగాలులు వీస్తున్నాయి. వడదెబ్బలతో ఆస్పత్రుల్లో చేరుతున్నారు. మార్చి, ఏప్రిల్, మేలలో ఊహించని ఉష్ణోగ్ర తలు వచ్చాయి. ఇదే సమయంలో అప్పుడప్పుడు అకాల వర్షాలు రైతులను దెబ్బతీశాయి. గాలులతో మామిడి, అరటి, పొగాకు పంటలు దెబ్బతిన్నాయి. ఈ మూడు నెలల కాలంలో 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అసాధారణ ఉష్ణోగ్రతలతో పనులు నత్తనడకన సాగాయి. భవన నిర్మాణ రంగ కార్మి కులు సైతం ఎండలను తట్టుకోలేక పనులకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి.

రుతుపవనాలు ఆలస్యం..!

రుతుపవనాలు మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తున్నాయి. ప్రతేడాది జూన్‌లో భారీగా వర్షాలు వస్తాయి. కేరళ నుంచి రుతుపవనాలు రావాల్సిఉండగా ఆచూకీ కనిపించడం లేదు. వాతావరణ శాఖ అంచనా మేరకు రాయలసీమ ప్రాంతాల్లో మేఘాలు ఉన్నట్లు చెబుతున్నారు. అవి ఎప్పుడు కదులుతాయో, ఎపి, తెలంగాణాకు ఎప్పుడు వర్షాలు వస్తాయోనని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. గుజరాత్ తుపాన్ కారణంగా మేఘాలు ముందుకు కదలడంలేదని తెలుస్తోంది. జూన్ 15 దాటినా ఇప్పటి వరకు మేఘాల జాడ కనిపించడం లేదు. ఇదే సమయంలో భారీగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. శుక్రవారం రోజు కనిష్టం 31.9 డిగ్రీలు, గరిష్టం 42.5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి వడగాలులు వీచాయి. వర్షాల కోసం రైతులు, ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

అడుగంటిన భూగర్భ జలాలు..!

వర్షాలు సకాలంలో రాకపోవడంతో భూగర్భజలాలు అడుగంటపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 50 నుంచి 100 అడుగుల లోతుల్లో నీరు చేరాయి. నెల్లూరు నగరంలో పాటు, ఉదయగిరి, ఆత్మకూరు, వరికుంటపాడు, మర్రిపాడు ప్రాంతాల్లో బోర్లలోని నీరు అడుగంటి పోయాయి. నెల్లూరు నగరంలో తాగునీటికి ఇబ్బందులు పడు తున్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వీధి కుళాయిలు, మినరల్ వాటర్ కనెక్షన్లు ఉన్నాయి. మున్సిపాలిటీ అధికారులు నీరు విడుదల చేస్తున్నా కొందరు మోటర్లు పెట్టి నీటిని ట్యాంకర్లకు నింపుతుండదంతో సాధారణ జనం గగ్గోలు పెడుతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో నీటి దుబారా సాగుతోంది. పేద, మధ్య తరగతి జనానికి తాగునీరు ఇబ్బందులు పడుతున్నారు.

సమీక్షలతో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ప్రజల సమస్యల పరిష్కారమే సమీక్షలు ముఖ్యోద్దేశమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో తాను పర్యటించానన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై వచ్చిన అర్జీలను నూరు శాతం పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సమీ క్ష సమా వేశానికి వచ్చిన మంత్రి గోవర్ధన్ రెడ్డిని వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీ పీ స్వర్ణలత దంపతులు ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో చిల్లకూరు సుధీర్‌రెడ్డి, ప్రసూన దంపతులు, జెడ్పిటిసి శేషమ్మ, సురేంద్ర బాబు, రమేష్ రెడ్డి, కావల్ రెడ్డి రంగారెడ్డి, కాల్తీరెడ్డి సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

వేముల రజినీకి డాక్టరేట్

ప్రజాశక్తి-వెంకటాచలం: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసిన వేముల రజినీకి యూనివర్సిటీ శుక్రవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. బయో టెక్నాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. కిరణ్మయి పర్యవే క్షణలో "ఇన్విట్రో కన్సర్వేషన్ అండ్ ఫార్మకోలా జికల్ స్క్రీని ంగ్ ఆఫ్ కారలుమ ప్రొకంబెన్స్, ఎన్ ఎండేంజర్డ్ అండ్ ఎండ మిక్ ప్లాంట్ స్పీసీస్ ఆఫ్ సదరన్ ఇండియా" అనే అంశంపె వేముల రజిని పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు పి.హెచ్.డి ప్రదానం చేయొచ్చని సిఫార్సు చేయడంతో యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ ప్రదానం చేసింది.

ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు..

ప్రజాశక్తి-పొదలకూరు: పట్టణంలోని రామ మందిరం వీధి సమీపంలో ఓ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లో నుంచి శుక్రవారం మంటలు చెలరేగాయి. ఈ సంఘటనలో సమీపంలోని గడ్డివామి, పూరి గుడిసెకు మంటలు అంటు కున్నాయి. అవి పూర్తిగా దగ్ధ మయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

ఎర్రబుక్‌లో రాస్తున్నా..సినిమా చూపిస్తా..!

- ..ఆత్మకూరులో ముగిసిన యువగళం
- ..అనంతసాగరం బహిరంగసభలో నారా లోకేష్
- ..వెంకటగిరిలో ప్రవేశం ఘన స్వాగతం
- .. టిడిపిలోకి 60 కుటుంబాలు

సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్క వైసిపి నేతలనూ వదిలే ప్రశ్నేలేదని, అందరి పేర్లు ఎర్రబుక్‌లోరాస్తున్నానని, పార్టీ అధికారంలోకి వచ్చాక సినిమా చూపిస్తానని టిడిపి యువనేత నారాలోకేష్ తెలిపారు. ఆత్మకూరు నియోజవర్గంలో నాలుగు రోజుల నుంచి యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న ఆయన శుక్రవారం అనంతసాగరం మండలంలో సాయంత్రం 5.30గంటలకు జరిగిన బారీ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఆత్మకూరు నియోజకర్గంలో నాలుగు రోజులు తనకు అపూర్వ స్వాగతం పలికారని, అందరికి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 9 సార్లు జరిగిన ఎన్నికల్లో రెండు సార్లు టిడిపిని గెలిపించారన్నారు. అభివృద్ధి చేసింది టిడిపి పేనన్నారు. 2024లో టిడిపిని గెలిపిస్తే ఆత్మకూరు రూపు రేఖలు మార్చుతానన్నారు. మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎంఎల్ఎ అయినప్పటికీ వెంకటేశ్వర్లురెడ్డి అనే వ్యక్తి రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. గ్రావెల్, మద్యం, గంజాయి, ఎర్రచందనం వంటి అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నిలబెట్టుకోలేదన్నారు. ఆత్మకూరులో టిడిపి జెండా ఎగురేస్తే, సోమశిల హైలెవల్ కెనాల్, పూర్తి చేస్తామన్నారు. ఆత్మకూరు ఆసుపత్రిలో సిబ్బందిని భర్తీ చేసి, డ్వామా సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వందరోజుల్లో టిడ్కో ఇళ్లను అందిస్తామన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో టిడిపి, నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేశారని, 2014-19 వరకు తాము మౌనంగా ఉండడం వల్లే ఇప్పుడు వైసిపి నేతలు రెచ్చిపోతున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే ఎవరినీ వదిలే ప్రశ్నేలేదన్నారు. నివార్ తుపాన్ సమయంలో ఒకేసారి 8 లక్షల క్యూసెక్కుల నీరు వదిలి ఆత్మకూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు నగరంలో భారీ నష్టానికి వైసిపి పనిచేసిందన్నారు. రూ.2 వేల కోట్లు నష్టం చేకూర్చారన్నారు. ఇటీవల వైసిపి దాడుల్లో మృతిచెందిన టిడిపి కార్యకర్తల కుటుంబానికి లోకేష్ రూ.5 లక్షలు అందజేశారు. ఆత్మకూరు నియోజవర్గం పూర్తి చేసుకున్న యువగళం, శుక్రవారం రాత్రి మంచాలపల్లి, వరికుంటపాడు, ఉప్పలపాడు, పెన్నా నది బ్రిడ్జి మీదుగా వెంకటగిరి నియోజవర్గంలోకి ప్రవేశించింది. బహిరంగసభకు హాజరైన జనం ఆయన వెంట నడిచారు. 128వ యువగళం యాత్రలో వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆనం శుభకర్‌రెడ్డి, ఆనం రంగ మయూర్‌రెడ్డి, పాల్గొన్నారు.

60 కుటుంబాలు టిడిపిలో చేరిక

నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలోని వైసిపికి చెందిన 60 కీలక కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం యువగళం క్యాంపు సైట్‌లో శుక్రవారం ఈ చేరికలు జరిగాయి. యువనేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 60 వైసీపీ కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ప్రత్యేకంగా వీరిని అభినందించారు. వైసీపీ అరాచక పాలన అంతం చేయడానికి కషి చేసి, నియోజకవర్గంలో పసుపు జెండాను ఎగరేయాలని కోరారు. టీడీపీలో చేరిన వారిలో అప్పారావుపాలెం ఎంపిటిసి జనార్ధన్, సర్పంచ్ సోమకుమారి, వైసీపీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు రామకష్ణ, బాషా, మల్లిఖార్జునరెడ్డి, శశిధర్, కొండారెడ్డి, మల్లిఖార్జున, కష్ణారెడ్డి, రత్నం, జి.ప్రసాద్, ఎన్.పెంచల్ నాయుడు, దినేష్, శ్రీధర్, ఎస్. శ్రీను, కిలారి.వెంకటేశ్వర్లు ఉన్నారు. నెల్లూరు జిల్లా టీడీపీ నేతలు పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు.

తడి, పొడి చెత్త బుట్టలు ఏర్పాటు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని, ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బట్వాడీ పాలెం, అలంకార్ సెంటర్, కోటమిట్ట రోడ్డు, చేపల మార్కెట్టు పరిసరాలు, బారకాస్ సెంటర్, మద్రాస్ బస్ స్టాండు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ శుక్రవారం ఉదయం పర్యవేక్షించారు. స్థానిక మద్రాస్ బస్టాండ్ సమీపం లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ పరిసరాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, లిక్కర్ సీసాలు, పేపర్లు, ప్లాస్టిక్ కవర్లు ఉండడాన్ని గమనించిన కమిషనర్ బార్ నిర్వహ కులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయాలని బార్ యాజమాన్యానికి హెచ్చరించి, నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు జరిమానా విధించమని అధికారులను ఆదేశించారు. చేపల మార్కెట్టు సమీపం లోని చికెన్ దుకాణాల నిర్వహ కులతో మాట్లాడుతూ వ్యర్థాలను డ్రెయిను కాలువల్లో వేయరాదని, ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్‌లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు.ఆయన వెంట నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్ వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటంలో భాగంగా పలు డివిజన్లలో నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం నగరంలోని 10,11, 13,14,15,16 డివిజన్లోని పారిశుధ్య కార్మికులు ఏసీ నగర్లో గల ఏసీ స్థూపం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను కరోనా వారియర్స్‌గా అందరూ గౌరవించాలని, పూలు చల్లాలని ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలు చేసిన వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటన్నారు. గత 40 సంవత్సరాల నుంచి చాలీచాలని జీతాలతో అప్పులతో అనారోగ్యాలతో మున్సిపల్ కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేసి నేడు వాటిని అమలు చేయకపోవడం సరికాదన్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎ. శ్రీని వాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామాక్షమ్మ, నగర కార్యదర్శి ఎం.అశోక్, నాయకులు లోకేష్, అలీసమ్మ, వసంతమ్మ, బాబు, సత్యం, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

ఆరోగ్య కేంద్రంలో తొలి ఆపరేషన్ విజయవంతం

ప్రజాశక్తి-పొదలకూరు:పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం చేపట్టిన తొలి సిజేరియన్ ఆపరేషన్ విజయవంతమైంది. ఈ వైద్యశాల మెడికల్ ఆఫీసర్, గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మావతి ఈ ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. జనన ధ్రువీకరణ పత్రాన్ని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ ఆరోగ్య కేంద్రంలో బ్లడ్ నిల్వ కేంద్రం లేకపోవడంతో పాటు, తగినంత సిబ్బంది లేరు. దీంతో గతంలో ఎలాంటి ఆపరేషన్ లు నిర్వహించేవారు కాదు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇటీవల ఈ ఆరోగ్య కేంద్రానికి బ్లడ్ నిల్వ కేంద్రాన్ని మంజూరు చేయించి, ప్రారంభించారు. తగినంత సిబ్బంది నియమితులయ్యారు. ఫలితంగా ఈ ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ ల ప్రక్రియను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ఇకపై ఈ ఆరోగ్య కేంద్రంలో అవసరమైన వారికి తగు ఆపరేషన్ లు నిర్వహిస్తామని తెలిపారు. పొదలకూరు మండలం డేగపూడి గ్రామానికి చెందిన మమత అనే మహిళకు నార్మల్ డెలివరీ కష్టం కావడంతో సిజేరియన్ చేశామని చెప్పారు. ఆ మహిళ కు ఇది రెండవ కాన్పు అని తెలిపారు. తమ ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన తొలి కాన్పు విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సర్జరీలో తనకు అనస్తీషియస్ట్ డాక్టర్ ప్రసాద్, అసిస్టెంట్ సర్జన్ వెంకట శివకష్ణ, స్టాఫ్ నర్స్ పద్మాంజలి, నర్సులు యామిని, రాజా లు సహకరించారని తెలిపారు. తమ ఆరోగ్య కేంద్రం అభివద్ధికి సహకరిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.



ఆహార పొట్లాలు వితరణ

ప్రజాశక్తి-కందుకూరు:"ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం పేదవారికోసం కందుకూరులో యాచకులైన వద్ధులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించడం జరిగింది.ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ అన్నారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ షంషుద్దీన్, పాల్గొన్నారు.

ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఒప్పంద అధ్యాపకులు

ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి-కందుకూరు:ఒప్పంద అధ్యాపకుల సంఘం జేఏసీ ఫైనాన్స్ సెక్రటరీ కె హజరత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఒప్పంద అధ్యాపకులు కలిసి ఇటీవల కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై పునరాలోచన చేయాలని ముఖ్యమంత్రికి మా తరపున విన్నవించమని శాసనసభ్యులు మహేందర్ రెడ్డిని కోరారు. 2014 ఐదు సంవత్సరాలు నిండిన ఒప్పంద అధ్యాపకులను, 2014 జూన్ రెండు నాటికి ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తూ ప్రస్తుతం కొనసాగుతున్న వారందరిని క్రమబద్ధీకరించాలని కోరారు. అందుకు ఎంఎల్ఎ స్పందిస్తూ తప్పనిసరిగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, చీఫ్ సెక్రటరీకి విషయం తెలియజేస్తానని తెలిపారు. ఎంఎల్ఎకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు కేథరిన్ చాముండేశ్వరి బాబురావు, రాజశేఖర్, వాసు, బాబు, వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి 19కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గంలో అధికార వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయి. తెలుగుదేశం పార్టీ పై నమ్మకం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఇస్తున్న భరోసాతో, పలువురు నేతలు టీడీపీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా గురువారం రాత్రి, ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీ పరిధిలోని చైతన్యనగర్‌లో 19 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన వారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. పార్టీలోని నేతలతో కలిసి పార్టీ అభివద్ధికి కషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారంతా తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, సీనియర్ నాయకులు పోలుబోయిన శ్రీను, బంగారురెడ్డి, పిగిలి శ్రీను, మెట్టా శ్రీనివాసరెడ్డి, సంకే బాలచంద్రరావు, బాలమురళి, వల్లభుని రమణయ్య, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కండువా వేస్తున్న ఇంటూరి

టిపి మణికి నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు నగరంలోని మణి బుక్‌స్టాల్ వ్యవస్థాపకులు, ప్రముఖ హేతువాద కర్త, సండేమార్కెట్ సీనియర్ సభ్యులు టిపి మణి శుక్రవారం అనంతపురం జిల్లా, కణేకల్ ప్రాంతంలోని ఆయన కుమారుడు డాక్టర్ దుర్గేష్ స్వగృహంలో కన్ను మూశారు. ఆయన మృతికి సంతాప సూచికంగా నగరంలోని సండేమార్కెట్ సమీపంలోని మణి బుక్‌స్టాల్ ప్రాంతంలో టిపి మణి సంస్మరణ సభ నిర్వహించారు. సండేమార్కెట్ గౌరవాధ్యక్షులు జె.కిషోర్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో పి. కొండమ్మ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు టిపి మణి జీవిత విశేషాలను వివరించారు. ఈ సభలో తిక్కవరపు సుకుమార్ రెడ్డి, ప్రజాసైన్స్ వేదిక నాయకులు జి.మాల్యాద్రి, సాహితీవేత్త డాక్టర్ కాళిదాసు పురుషోత్తం, ప్రజా వైద్యులు దత్తాత్రేయులు, తదితరులు పాల్గొని ఘనంగా నివాళి అర్పించారు.

కిట్లు అందజేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

క్రికెట్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు: శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అనంతసాగరం మండలం, ఆమనిచిరువెళ్ల గ్రామ యువతకు క్రికెట్ కిట్లను శుక్రవారం నెల్లూరులోని మేకపాటి కార్యాలయంలో అందజేశారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమని చిరువెళ్లలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పర్యటిస్తున్న సమయంలో తమకు క్రికెట్ కిట్లు అందచేయాలని పలువురు ఆయనను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యువతను క్రీడల పట్ల ప్రోత్సహించేందుకు నూతన క్రికెట్ కిట్లను శుక్రవారం వారికి అందజేసి క్రీడల్లో బాగా రాణించాలని ప్రోత్సహించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గతంలోనూ ఇలా క్రీడా సామగ్రిని అందజేసి యువతను క్రీడలు వైపు ప్రోత్సహించిన విషయం విధితమే.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలో ప్రమాదవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి మత్యువాత పడ్డాడు. నిండలి గ్రామానికి చెందిన చందు అనే విద్యార్థి నెల్లూరులోని శ్రీ చైతన్య కళాశా లలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అక్కడ చదువుతూ బివి నగర్ లోని గిరిజన హాస్టల్లో ఉంటున్నాడు. శుక్రవారం అయ్యప్ప గుడి ఫ్లై ఓవర్ వంతెన వద్ద బైక్ పై వెళ్తూ డివైడర్ ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో చందు తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మతి చెందాడు.

మేయర్‌ను కలిసిన డిప్యూటీ సిటీ ప్లానర్

ప్రజాశక్తి-నెల్లూరు: మున్సిపల్ కార్పొరేషన్ నూతన డిప్యూటీ సిటీ ప్లానింగ్ అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన పి. దేవీ కుమారి శుక్రవారం మేయర్ స్రవంతిని మర్యాద పూర్వకంగా కలిశారు. మేయర్ ఛాంబర్‌కు వెళ్లిన దేవీ కుమారి మేయర్ స్రవంతికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన డిప్యూటీ సిపికి మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిటీ ప్లానింగ్ కు సంబందించిన పలు అంశాలపై చర్చించారు. నగరాభి.వద్ధికి కషి చేయాలని సిటీ ప్లానర్‌గా బాధ్యతలు చేపట్టిన అధికారిణికి మేయర్ సూచించారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్న కాలనీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి హౌల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ నగరంలోని అక్కచెరువుపాడు, వెంకటేశ్వరపురం వద్ద పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను సందర్శించి చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలిం చారు.తొలుత ఆయన అక్కచెరువుపాడు వద్ద ఏర్పాటుచేసిన జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ లే అవుట్లో మొత్తం 1987 ఇళు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణ పనులు జరుగుచున్న వని గహ నిర్మాణ సంస్థ పి.డి, కలెక్టర్ కు వివరించారు. ఇళ్ల నిర్మాణాలు పురోగతిపై హౌసింగ్, మున్సిపల్ అధికారులు ప్రతి రోజూ పర్యవేక్షణ చేయడంతో పాటు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు స్టేజీ అప్డేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘంలోని ప్రతి గృహ నిర్మాణ లబ్ధిదారునికి 35 వేల రూపాయల డ్వాక్రా రుణం మంజూరయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రూఫ్ కాస్ట్(ఆర్ సి) వరకు వచ్చిన ఇళ్లన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఓ నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి వివిధ దశల్లోని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్స్‌తో మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గహాల నిర్మాణాల పురోగతి ఆశించినంతగా లేదని పేర్కొంటూ ఇకపై ప్రత్యేక శ్రద్ధతో ప్రతిరోజు సమీక్షించి నిర్ణీత లక్ష్యం మేరకు పురోగతి సాధించాలన్నారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వరపురం వద్ద గల జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, ఇళ్ల నిర్మా ణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ వికాస్ మర్మత్, హౌసింగ్ పీడీ నాగరాజు, హౌసింగ్ శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గృహాల వద్దకు వెళుతున్న కలెక్టర్

ఫీజుల పేరుతో నిలువు దోపిడీ

ప్రజాశక్తి-నెల్లూరు

కార్పొరేట్ కాలేజీలు ఫీజుల రూపంలో అధికంగా వసూళ్లు చేస్తూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నాయని అటువంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీహర్ష పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా అక్రమ సంపాదనే ధ్యేయంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ, పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షఉ, టై వంటి స్టేషనరీ అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయన్నారు. ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ, కనీస సౌకర్యాలు కూడా లేకుండా పాఠశాల నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయన్నారు. అడ్మిషన్స్ సమయంలోనే సగం ఫీజు కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని వాహనాలను నడుపుతున్నాయన్నారు.విద్యాశాఖ ఆదేశాలను పాటించని విద్యాసంస్థపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 14మంది డిబార్

ప్రజాశక్తి- వెంకటాచలం:విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో శుక్రవారం జరిగిన డిగ్రీ నాల్గవ ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో 14 మంది విద్యార్థులు డిబార్ అయినట్లు పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ తెలియజేశారు. నాల్గవ సెమిస్టర్ పరీక్షలో మొత్తం 10,430 మంది విద్యార్థులు గాను 9772 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలకు 696 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విడవలూరులో ముగ్గురు విద్యార్థులు, వివేకానంద డిగ్రీ కళాశాల నెల్లూరులో ఒకరు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నాయుడుపేటలో ముగ్గురు, విశ్వం డిగ్రీ కళాశాల నాయుడుపేటలో ఒకరు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కోవూరులో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయ్యారు. 2

మాట్లాడుతున్న నాయకులు

మంద కృష్ణమాదిగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ రాష్ట్రంలో అన్ని జిల్లాలో పర్యటిస్తూ 19వ తేదీన వెంకటగిరి, సైదాపురం మండలంలో జరిగే సభ విషయమై ఆత్మీయుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో నిర్లక్ష్య ధోరణి చూపుతున్నారని, గతంలో వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వర్గీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గీకరణ విషయాన్ని ప్రస్తావించక పోవడం అన్యాయమని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేయకపోతే పెద్ద ఎత్తున ఎంఆర్‌పిఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఇప్పటికైనా ఆలోచించి ఈ వర్గీకరణలో న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా మహిళా ఇన్‌ఛార్జి జానకి, ఎంఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ అక్కిలి గుంట యేసుమాదిగ, సీనియర్ నాయకులు చేవూరి వరప్రసాద్, ఎంఆర్‌పిఎస్ పట్టణ నాయకులు చేవూరు కిరణ్ కుమార్, చేవూరి రాము, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి-విడవలూరు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థంలో వెలసి ఉన్న కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామికి వివిధ రకాల పుష్పాలతో స్వామివారి రథాన్ని అలంకరించారు. రథంలో స్వామివారిని కొలువుంచి మంగళ వాయిద్యాలతో తీన్మార్ డప్పుల బ్యాండ్ తో గ్రామంలో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చెంచు కావలి సాయం ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాటూరు చంద్రయ్య, ఇఒ రామకృష్ణ, ఆలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, రంకలరాజు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రొంపిదొడ్లలో బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసిన శ్రీ మానసాదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలను చూసేందుకు నాలుగు రాష్ట్రాల్లో వ్యాపారాల కోసం వెళ్లిన చల్లా వంశస్థులు అందరూ అక్కడకు చేరుకొని బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను దగ్గరుండి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చల్లా వంశస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-సంగం

సంగంలోని కావలి కాలువ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. బుచ్చిరెడ్డిపాలెం నుండి సంగం వైపు వస్తున్న ఆటోను ఓ లారీ రివర్స్ చేసుకుంటూ ప్రమాదవశాత్తు ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఐదు మందిలో ఇద్దరికి స్వల్ప గాయాలవగా.. ఓ యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో హుటాహుటిన ఆత్మకూరు వైద్య శాలకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగార్జున రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

'స్వమిత్వ'పై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామీణ ప్రజలకు ఆస్తిపై హక్కు కల్పించి ఆస్తి కార్డులను పంపిణీ చేసే 'స్వమిత్వ' (సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రొవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో స్వమిత్వ కార్యక్రమం అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో స్వమిత్వ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. డ్రోన్ ఫ్లయింగ్, గ్రౌండ్ ట్రూతింగ్, మ్యాపింగ్, ఓ ఆర్ ఐ తయారు చేయడం, ఆస్తి కార్డులు పంపిణీ చేయడం వంటి ప్రక్రియలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. తొలుత డిపిఒ శ్రీమతి సుస్మిత మాట్లాడుతూ జిల్లాలో 722 గ్రామపంచాయతీలకు గాను 722 గ్రామపంచాయతీల్లో డ్రోంట్ ఫ్లైయింగ్ పూర్తయిందని, 127 గ్రామ పంచాయతీలకు ఒఆర్ ఐ మ్యాప్ లు సిద్ధం చేశామని, 94 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిందని, 30 గ్రామాల్లో పురోగతిలో ఉందన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా స్వమిత్వ కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో సర్వే, ల్యాండ్ రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, సర్వేయర్లు పాల్గొన్నారు.

జిల్లాలో 19,13,321 మంది ఓటర్లు

ప్రజాశక్తి నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన క్లెయిమ్స్ ను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందని కలెక్టర్ యం హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్ల తో ఓటర్ల చేరికలు, తొలగింపులు, ఎలక్టరోల్ నవీకరణ, కొత్తగా యువ ఓటర్ల నమోదు, ఫిర్యాదులు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల జాబితాలో ఓటర్ల నమోదు కోసం వస్తున్న దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 19,13,321 మంది ఓటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. ఓటర్ల స్త్రీ పురుష నిష్పత్తి 1000 : 1037 గా ఉందని తెలియచేశారు. జనవరి 6 నుంచి ఇప్పటివరకు జిల్లాలో కొత్తగా 17556 మందికి ఓటు హక్కు కల్పించగా, చిరునామా మారడం, మరణించడం తదితర కారణాల తో 6956 మందిని తొలగించడం జరిగిందని తెలియ చేశారు. ఫారం – 6 కు సంబందించి 9580 దరఖాస్తులలో 6971 ఆమోదించి, 1305 దరఖాస్తులను తిరస్కరించామని, 1304 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. అదేవిధంగా 17 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి సంబంధించి 2454 మంది నుంచి ముందస్తుగా ఫారం 6 ను తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఏ ఒక్క ఓటరు కు ముందస్తు నోటీస్ ఇవ్వకుండా సుమోటో గా ఓటర్లను తొలగించరాదని, నోటీస్ ఇచ్చిన తర్వాతనే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి బూత్ స్థాయి అధికారుల వరకు జూన్ ఒకటి నుంచి జూలై 20 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు చేపట్టాలని, ఓటర్ల నమోదు, హేతుబద్ధీకరణ, తదితర ప్రక్రియను ఆగస్ట్ 22 నుంచి సెప్టెంబర్ 29 వరకు జరుగుతుందని, ఓటర్ జాబితా డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 16 వరకు జరిపి, జాబితా సమగ్ర డ్రాఫ్ట్ రోల్ ప్రకటన, పునర్వ్యచ్ఛరణ, ప్రత్యేక ప్రచార ప్రక్రియ, ఇతర కార్యకలాపాల ప్రక్రియ అక్టోబర్ 17 నుంచి డిసెంబర్ 26 వరకు జరిపి తదుపరి 2024 జనవరి ఒకటిన సప్లిమెంట్ జాబితా ప్రచురణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంనకు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ , కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, ట్రైనీ కలెక్టర్ విద్యాధరి డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు మాలోల, శీనా నాయక్, కరుణ కుమారి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు హాజరైనారు.

యువగళం సభకు తరలిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో భాగంగా మండల కేంద్రమైన అనంత సాగరంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఎఎస్‌పేట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మాజీ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పిలుపుమేరకు ఎఎస్‌పేట మండలం టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. లోకేష్‌బాబు బహిరంగ సభకు మండలం లోని యువత టిడిపి అభిమానులు అధిక సంఖ్యలో విశేషంగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు నంది వివేకానంద రెడ్డి, పులిమి సుధాకర్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు దేవరాల హజరతయ్యా, పెద్దబ్బీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవ రెడ్డి, వాకిచర్ల బాబు, సిబివరం సర్పంచ్ లక్ష్మీనరసయ్య, సురేష్ బాబు, డాక్టర్ షేక్ ఖాజామీయా, నీలం గోవిందయ్య, డి వెంకటేశ్వర్లు, మాలకొండా రెడ్డి, రమణా రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, తదితరులు వెళ్లారు.

ప్రజాశక్తి-సంగం : అనంతసాగరంలో జరిగే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం బహిరంగ సభకు సంగం మండల టిడిపి నాయకులు భారీగా తరలివెళ్లారు. సంగం చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద నుండి పెద్ద ఎత్తున భారీ వాహన శ్రేణితో ఉత్సాహం తో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ యువగళంకు తరలి వెళ్లారు. ఆనం రామనారాయణ రెడ్డి నాయకత్వంలో యువగళం పాదయాత్ర జోరుగా సాగుతుందన్నారు. 2024లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని పేర్కొన్నారు.

సంగంలో...

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తూ స్కిల్ డెవలప్‌మెంట్, శిక్షణా సంస్థ ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 24వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో కలసి జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజక వర్గంలో 18 నుండి 30 సంవత్సరాలలోపు నిరుద్యోగ యువతి యువకుల కోసం 15 కంపెనీల ద్వారా 1300 పైచిలుకు ఉద్యోగ అవకాశాలు ఈ జాబ్ మేళా ద్వారా కల్పిస్తున్నట్లు తెలిపారు. 24న ఉదయం 9 గంటల నుండి నిర్వహించే ఈ జాబ్ మేళాకు ప్రఖ్యాత కంపెనీలు పాల్గొంటున్నాయని, 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, బిటెక్ చదివిన నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎల్ఎవెంట జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి వీనిల్‌కుమార్, డిఆర్‌డిఎ జిల్లా జాబ్ మేనేజర్ హైమావతి, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ జనార్ధన్ తదితరులున్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ఆనంద్‌కు యువనేస్తం చేయూత

ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని బోగోలు మేజర్ పంచాయితీకి చెందిన మెరుపు.ఆనంద్ కుమార్‌కు గత కొంత కాలంగా పక్షవాతానికి గురై బాధపడుతూ వైద్యం కోసం ఈస్ట్ గోదావరి జిల్లా నిడదవోలు మండలం పూర్మామిడిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఈ నెల అందకపోవడంతో వైద్యానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్.సతీష్ నాయుడు శుక్రవారం కాంగ్ర యువ నేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, పీట్ల.ప్రత్యూష్ ద్వారా ఆనంద్ స్నేహితులకు బోగోలో రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారి పరిస్థితిని బట్టి ఎక్కడ ఉన్నా ప్రభుత్వం వారికి అంద చేసే పెన్షన్ అందేలా చూడాలని ఆయన కోరారు. వైద్యం కోసం వెళ్లారని సాకుతో పెన్షన్ను అందకుండా చేయడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమని, ఉన్నత అధికారులు మానవతా దస్పదతో ఆలోచించి పేషెంట్లకు పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జాతి, మత, కుల భేదాలు లేకుండా సామాజిక కార్యక్రమాలు చేసేందుకు కాంగ్ర యువ నేస్తం ముందుండి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆనంద్ స్నేహితులు శ్యామ్, రాజా, పాలిచర్ల దయాకర్, భాషా తదితరులున్నారు.

పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి-కావలి

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై అనుచితవ్యాఖ్యలు చేసిన పేర్ని నానికి వ్యతిరేఖంగా శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో జరిగిన "ప్రెస్ మీట్ "లో జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "వారాహి" మొదటి సభ జయప్రదం కావడంతో తట్టుకోలేక వైసిపి పార్టీ తాడేపల్లి నుండి ఇచ్చిన స్క్రిప్ట్‌ను రెండు చెప్పులు చూపిస్తూ మాట్లాడారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, టౌన్ ప్రెసిడెంట్ పోబ్బా సాయి, కావలి అధికార ప్రతినిధి రిషికేష్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, శరణ్, ఆలా శ్రీనాథ్, మని, రవి కుమార్, మస్తాన్, ప్రవీణ్, తాసిఫ్, రామకృష్ణ, నాగార్జున, మహేంద్ర, షాన్భాషా, మౌలాలి, శ్రీహరి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వం సహాయంతో గ్రేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కావలి ఏరియా హాస్పిటల్‌లో 17న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కేన్సర్ ఉచిత వైద్య శిబిరం, స్క్రీనింగ్ చేసి, మందులు ఇస్తున్నట్లు కావలి డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ బ్రిజిత ప్రకటనలో తెలిపారు. కావున కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదానం

ప్రజాశక్తి-కావలి

ఇంటూరి సాయి సాకేతన్ 3వ వర్థంతిని పురస్కరించుకొని తల్లిదండ్రులు ఇంటూరి నాగేశ్వరావు, లక్ష్మి రెడ్‌క్రాస్‌లో శుక్రవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి అశోక్ కుమార్, జె లోహిత్, జె నవీన్ కుమార్, షేక్ మస్తాన్, బి రాజేష్, బి సాయి లోకేష్ తదితరులు రక్తదానం చేశారు. 20 సంవత్సరాల వయస్సులో తమనుండి భౌతికంగా దూరమైన తమ కుమారుడు సాయి సాకేతన్ రక్తదానంపై ఆసక్తి కలిగి ఉండేవాడని, పలుసార్లు రెడ్ క్రాస్‌లో రక్తదానం చేయడమే కాక తన మిత్రులతో కూడా రక్తదానం చేయించేవాడని తెలిపారు. అందువల్ల అతని వర్థంతి సందర్భంగా గత మూడేండ్లుగా రక్తదానం చేస్తున్నామని, ఈ మహత్తర కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు.

ఉపాధి హామీపై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి మండలంలో ఉపాధి హామీ పనులపై శుక్రవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు 17 పంచాయతీల పరిధిలో 8,83,91,410 నిధులతో పనులు జరిగాయి. సర్వ శిక్ష అభియాన్‌లో జరిగిన పనులలో రూ.55,807 ఉపాధి హామీలో రూ.7,353 రికవరీ కింద రూ.8,035 ప్రభుత్వానికి చెల్లించాలని అడిషనల్ పిడి నిర్మలాదేవి ఆదేశించారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎపిడి గాయత్రీ దేవి, విజిలెన్స్ అధికారి సురేష్‌బాబు, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, క్వాలిటీ కంట్రోల్ ఈఈ వేణుగోపాలరావు, ఎస్ఆర్‌పి మురాజ్, ఎపిఒ శ్యామల, టెక్నికల్ అసిస్టెంట్లు, టిఎలు ఆర్.వెంకటస్వామి, టి.చిరంజీవి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం గంగపట్నం సిల్‌రోడ్డు సెంటర్ వద్ద మైపాడు ఆటో యూనియన్ సభ్యుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోకు సంబంధించి పత్రాలను ఫోర్సులో పెట్టాలన్నారు. ఆటో కార్మికులు మద్యం సేవించి ఆటో నడపరాదన్నారు. ప్రయాణికులతో క్రమశిక్షణతో మెలగాలన్నారు. గౌరవాధ్యక్షులు చాన్‌బాషా మాట్లాడుతూ మండలంలోని ఆటో యూనియన్లకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని, యూనియన్ సమస్యల పరిష్కారానికి ముందుంటారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు చీమకుర్తి శ్రీనివాసుల రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మనోహర్, నరసింహ, స్టాండ్ కార్యదర్శులు బ్రి ప్రసాద్, ప్రతాప్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆటోయూనియన్ నాయకులు

రైతులకు న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి-కావలి

రైతులకు న్యాయం చేయాలని కావలి అగ్రికల్చర్ ఎడిఎ సి.హెచ్. నాగరాజుకు శుక్రవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు వినతిపత్రం అందజేశారు. ముందుగా శాలువాతో ఎడిఎను సత్కరించి, కావలి పట్టణ, రూరల్ మండల పార్టీ శ్రేణులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ రైతులకు న్యాయం చేయాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో రైతులకు అవసరమైన పనిముట్లు అడిగిన వారందరికీ అందించామని వెల్లడించారు. రైతులకు పార్టీతో సంబంధం లేదని ప్రతిఒక్క రైతుకు పథకాలు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎడిఎను కోరారు. రైతులు బాగుంటే రాష్ట్రమంతా బాగుంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పట్టణ పార్టీ యువత అధ్యక్షులు కావేటి శివకుమార్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాక కార్యదర్శి దార్ల శివకుమార్, పట్టణ 31వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జి మంచాల ప్రసాద్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పులి రమేష్ యాదవ్, పట్టణ పార్టీ నాయకులు వర్ధినేని వెంకటేశ్వర్లు నాయుడు, అంబటి కిషోర్, కళ్యాణ్, గునుపూడి కృష్ణ, తదితర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమస్యను తెలియజేస్తున్న సుబ్బానాయుడు

అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు అవగాహన

ప్రజాశక్తి-కలిగిరి

మండలం లోని చిన అన్నలూరు గ్రామ పంచాయతీ తుర్పు మాలపాలెం ఎంపి పిఎస్ స్కూల్లోని అంగన్ వాడీ కేంద్రంలో జన భగిధారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఉమామహేశ్వరి మాట్లాడుతూ పిల్లల జీవితంలో మొదటి 6 సంవత్సరాలు అత్యంత విలువైనవి మూడేళ్ల వరకు తల్లి ఒడికి, ఇంటికి పరిమితమైన పిల్లలు తర్వాత బయట ప్రపంచాన్ని అర్థం చేసుకోనే ప్రయత్నాన్ని మొదలు పెడతారని తెలిపారు. ఈ వయసులో చూసిన విన్న అంశాల ఆధారంగా బుద్ధిని, తెలివితేటలను వికసింప చేసుకుంటారు. కాబట్టే పూర్వ ప్రాథమిక విద్యను పిల్లలకు ఇష్టమైన ఆట పాట కథల ద్వారా వారి మనసుకు హత్తుకునేలా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యా ప్రభావం పిల్లల్లో ప్రాథమిక స్థాయిలోనే కాక ఉన్నత స్థాయిలో కూడా విద్యా ప్రమాణాలను అందుకునేందుకు తోడ్పడుతుంద న్నారు. ఉమామహేశ్వరి బాలింతలను, గర్భిణు లను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. అనంతరం బాల్య దశలో కలిగించే ప్రేరణలే మనిషి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో తల్లితండ్రులు ఇతర కుటుంబ సభ్యులు, సమాజంలోని వారి ప్రవర్తన పిల్లల శారీరక, మానసిక, వ్యక్తిత్వ వికాసంపై ప్రభావం చూపిస్తుందన్నారు. కాబట్టి, తల్లితండ్రులు ఇతర కుటుంబ సభ్యులు, సమాజంలోని వారికి పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల ఆవశ్యకతపై అవగాహనను పెంపొందించడానికి జన భగీదారి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళ పోలీస్ కె.నాగమణి, హెడ్మాస్టర్ టి.శ్రీనివాసరావు, బాలింతలు, బిడ్డ తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ వి పద్మావతి తెలిపారు. మండలంలోని కొత్త వంగల్లు మజరా చీకిరేణిగుంట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జనభాగీ దారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్ల నిండిన ప్రతి చిన్నారి అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించడం వల్ల ఎంతో ప్రయోజనం ఉందన్నారు. కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడం వల్ల ఆరోగ్య వంతులుగా ఉంటారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, సుప్రజ, భారతి కుమారి, కామేశ్వరి పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జన భగీదారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.నిర్మల మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఫ్రీ స్కూల్ పిల్లలను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాలలో పేర్లు నమోదు చేయించడంతోపాటు కేంద్రానికి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎస్‌డి యాస్మిన్ పాల్గొన్నారు.

'మన్నేటి' సేవలపై హర్షం

ప్రజాశక్తి-ఉదయగిరి

మన ఫౌండేషన్ అధినేత, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ చలివేంద్రాలు ఏర్పాటుపై ప్రజలు హర్ష వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని వింజమూరు ఉదయగిరి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతూ ఆకలి దాహార్తిని తీరుస్తున్న అన్న క్యాంటీన్ చలివేంద్రంపై ప్రయాణికులు చిరు వ్యాపారాలు హర్షం వ్యక్తం చేశారు. 57వ రోజుకు వింజమూరులో 6వ రోజు ఉదయగిరిలోని అన్న క్యాంటీన్ ద్వారా కూలీ వివిధ రకాల పనులపై వచ్చే రోజువారి కూలీలకు, చిరు వ్యాపారస్తులు, ప్రయాణికులు ఈ అన్న క్యాంటీన్ల, చలివేంద్రాల ద్వారా ఆకలిని తమ దాహార్తిని తీర్చుకొని అభినందిస్తూ హర్ష ధోరణులు వ్యక్తం చేశారు. ఓ మంచి కార్యక్రమాన్ని చేపట్టిన మన ఫౌండేషన్ అధినేత నిర్ణయానికి తగ్గట్టుగా సభ్యులు సేవలు అందించడం సతోషదాయకమన్నారు.

అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కోవూరు

జగన్ సర్కార్ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా, కేవలం సంక్షేమ పథకాలపైనే మాట్లాడం, ప్రతిపక్షాలను విమర్శలు చెయ్యడం సరికాదని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. శుక్రవారం కోవూరు గుమ్మళ్లదిబ్బ కలుజు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కలుజ వద్ద ఒక సచివాలయం సిబ్బంది కూడా మృతి చెందినట్లు తెలిపారు. ఎన్నిసార్లు స్థానికులు, రైతులు ఎంఎల్ఎకు మొర పెట్టుకున్నా స్పందన లేక పోవడంపై ఎలాంటి అభివృద్ధి ఉందో తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా కలుజు నిర్మాణం వెంటనే చేపట్టి ప్రజలకు మేలు చెయ్యాలని ఎంఎల్ఎను డిమాండ్ చేశారు. 20సంత్సరాలు నుండి ఉన్న సమస్య ఎంఎల్ఎకు పట్టలేదా అని ప్రశ్నించారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శలు చెయ్యడం తప్ప, వైసిపికి మరో పని లేదన్నారు. వారాహి యాత్రతో వైసిపికి దడ పుట్టుకోస్తుదన్నారు. ఇప్పటికైనా, అభివృద్ధిపై జగన్ సర్కార్ దృష్టి పెట్టాలని కిషోర్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, నియోజకవర్గ నాయకులు చప్పిడి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి పవనకుమార్, కోవూరు ఇన్‌ఛార్జి అల్తాఫ్, ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని కుడితిపాలెం ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీలో భాగంగా ఒకటి నుండి 8 వరకు చదువుతున్న విద్యార్థులకు స్కూలు బ్యాగు, నోటు పుస్తకాలు, పుస్తకాలు, బెల్టు, షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నాయుడు సురేష్ విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో గ్రామానికి, మంచిపేరు తీసుకురావాలని, ఉత్తమ పౌరులుగా తయారవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబ్జాన్, ప్రధానోపాధ్యాయులు ఖాజా రసూల్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నటరాజ, భాస్కర రావు, శైలజ, శ్రీనివాసులు, శేషమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసే కూలీలు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని ఎపిఒ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని పుల్లాయపల్లి ఆర్లపడియ పంచాయతీల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం ఆరు గంటలకే పనులను ప్రారంభించి ఇచ్చిన కొలతల ప్రకారం పనులను పూర్తి చేసుకోవాలన్నారు. అప్పుడే పనికి తగ్గ కూలి రూ.272 వర్తిస్తుందన్నారు. అనంతరం కూలీల హాజరును పని ప్రదేశాలను పరిశీలించారు. పని ప్రదేశాలలో కూలీలకు టెంట్లు మంచినీరు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని రాంపల్లి వాగుకుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం టెక్నికల్ అసిస్టెంట్ అధికారి దుద్దుగుంట రవీంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనిచేస్తే రోజువారి వేతనం రూ.272 వస్తుందని, కనుక ప్రతిఒక్కరూ కొలతల ప్రకారం పనిచేయాలని అదేవిధంగా వేసవి దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 గంటలలోపు పనులను పూర్తి చేసుకోవాలని ఆయన ఉపాధి కూలీలకు సూచించారు. కార్యక్రమంలో నందవరం ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-జలదంకి : మండల కేంద్రమైన జలదంకి పంచాయతీ పరిధిలోని ఏటి కాలువకు జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉదయగిరి ఎపిడి గాయత్రీ దేవి పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ వంద రోజులు పని దినాలు కల్పించేలా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. శుక్రవారం ఎపిఒ శ్యామలతో కలిసి ఆమె ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును చూశారు. ప్రతిరోజు రూ.272 కూలీ వచ్చేలా పని చూపించాలని పలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో టిఎలు వెంకటస్వామి, చిరంజీవి, యాటగిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.No. 334/2021

చుంచు మమత - వాది
వర్సెస్
కూచిపూడి కోటేశ్వర రావు - ప్రతివాది

టు,
కూచిపూడి కోటేశ్వర రావు, S/o **వెంకట సుబ్బయ్య,** వలేటివారిపాలెం గ్రామం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ప్రకటన

పై నెంబరు దావాలో వాది ప్రతివాది అయిన **కూచిపూడి కోటేశ్వర రావు,** S/o **వెంకట సుబ్బయ్య** అను వారిపై పైకోర్టు నందు ప్రామిసరీ నోటు తాలూకా బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది: 27-06-2023 దిన** వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10:30 ని॥లకు** మీరు గానీ లేదా మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచవలసినది. లేనియెడల ఈ కేసును మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
గొడపేరి కోటేశ్వర రావు, బి.కాం., బి.ఎల్.,
కత్తి విజయప్రభ, ఎం.ఎ., ఎల్.ఎల్.ఎం.,
న్యాయవాదులు, కందుకూరు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్ నెం: **9866776822**

CHANGE OF NAME

I, SANDANI ANGADI(Old Name) resident of D.No: 20/4/213, Meclains Road, Qudus Nagar, Kotamitta, Nellore- 524001,SPSR Nellore dt, AP. Here by declare that I have changed my name as **ANGADI MOHAMMED SAMDANI** (New Name) S/o: ANGADI MOHAMMED NAZEER.

CHANGE OF NAME

I, SHAIK AMEER BASHA resident of Plot No: 42, Beside Aishvarriya Towers, Pullareddy Nagar, KAVALI Town, SPSR Nellore Dt., is hereby declared that my son's Name has been changed as
SHAIK THOUFIC
instead of SHAIK TOWFEEK
from this date onwards.